GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 20 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్
- ఈ సంవత్సరం ఒకరికి ఉరి శిక్ష, 10 మందికి జీవిత ఖైదు, వివిద కేసుల్లో మొత్తం 75 మందికి శిక్షలు
- నిందితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు, సిడిఓలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేత




**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్షపడే విధంగా చేసినప్పుడే, నేరాలు తగ్గుముఖం పడతాయని ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పి అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లకు

మిగతా 2లో



# ఆర్థిక, వివాహేతర సంబంధంతోనే హత్య

- వీడిన చందునాయక్ హత్య కేసు మిస్టరీ.. ఐదుగురు నిందితుల అరెస్ట్
- రివాల్వర్, కారు స్వాధీనం వివరాలు వెల్లడించిన
- సౌత్ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్

సైదాబాద్, జూలై 19 : పట్టపగలు గన్‌తో సీపీఐ నాయకుడు కేతావత్ చందునాయక్‌ను కాల్చి చంపిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఒకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. హయత్‌నగర్ మండలం కుంట్లూర్ వద్ద వేసిన 13 వందల మంది గుడిసెవాసుల వద్ద వసూలు చేసిన నగదు, బిల్డర్ వద్ద నుంచి వసూలు చేసిన నగదు పంపకాల్లో వచ్చిన విభేదాలే హత్యకు దారి తీసింది. ఆర్థిక, వివాహేతర సంబంధం అనుమానంతోనే చందు నాయక్‌ను రాజన్న అతడి అనుచరులు

6లో

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు..

- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్
- అన్ని పథకాల అమలు మహిళల పేరునే
- వైరా నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే

2లో






# నేడే లాల్ దర్వాజ బోనాలు

లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాలను ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నగరవాసులు సిద్ధమయ్యారు. ఆషాడంలో మొదటిగా గోల్కొండ బోనాలు, రెండోది బల్కంపేట ఏల్లమ్మ బోనాలు, ఆ తరువాత సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాలు అనంతరం వచ్చే ఆదివారం రోజున లాల్‌దర్వాజ బోనాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తున్నది. ఈ నేపథ్యంలో నేడు జరిగే లాల్‌దర్వాజ బోనాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన

**కూకట్ పల్లి, జులై 19 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, సంతోష్ బిరాదర్, రాజ్యలక్ష్మి, సౌందర్య, కృష్ణవేణి, లావణ్య, సరిత, సురేష్, పద్మ, లత, శ్రావణి, సాయి, జ్యోతి, సత్య, అమర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి కేసులో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలన్నారు. కోర్టు అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు అడిగి పని చేయాలన్నారు. కేసుల తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు, కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందన్నారు. ఈ సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా, ఒకరికి ఉరిశిక్ష పడగా 10 మందికి జీవిత ఖైదుతో పాటు, వివిధ కేసులలో మొత్తం 75 మందికి శిక్షలు విధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేసిన ప్రాసిక్యూటర్లకు, కోర్టుడ్యూటీ అధికారులకు జిల్లా ఎస్పీ అభిందనందించి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, డిసిఆర్బి డీఎస్పీ రవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీవాణి, అఖిల, జవహర్ లాల్, రంజిత్ కుమార్, డిసిఆర్బి సిఐ శ్రీను నాయక్, యస్ఐ వెంకట్ రెడ్డి, కోర్టు డ్యూటీ లైజనింగ్ ఆఫీసర్ నరేందర్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు..

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, వైరా మార్కెట్ యార్డ్ లో శనివారం నిర్వహించిన వైరా నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరంట్, వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం లాంటి ఎన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు. వైరా నియోజకవర్గంలో 200 కోట్లతో సిమెంట్ రోడ్డులు నిర్మించామన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తున్నామన్నారు. రూ. 125 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్ళు, వంద పడకల ఆసుపత్రి లాంటి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో మహిళల ఆర్థికాభివృద్ధి కి 15 స్త్రీ టీ సెంటర్లు, షీరాక్స్ సెంటర్లు 3, ఆర్టీసీ అద్దె బస్సులు 5, వివిధ రకాల యూనిట్ లు మహిళా సంఘాలకు అందజేశామన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 702 మహిళా సంఘాలకు 77.05 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 4.83 కోట్ల 26 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రమాద భీమా క్రింద 60 లక్షలు, 42 లక్షల లోన్ భీమా మంజూరు చేశామన్నారు.నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3855 రేషన్ కార్డులు జారీచేసినట్లు, 10882 మంది సభ్యులను కొత్తగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి సెప్టెంబర్, 2024 వరకు వైరా నియోజకవర్గ పరిధిలోని 3796 సంఘాలకు 37960 మంది సభ్యులకు 4.24 కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు. మహిళా క్యాంటీన్ లు, స్త్రీ టీలు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీరాక్స్ కేంద్రాలు, యూనిఫామ్ స్టిచ్చింగ్, కామన్ సర్వీస్ సెంటర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులతో ఆర్థికంగా నిలద్రొక్కుకొని, అంచెలంచెలుగా ఎదిగేటట్లు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డుల క్రింద జిల్లా వ్యాప్తంగా 19690 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, కొత్తగా 62428 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల నందు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో వడ్డీ లేని రుణాలు, లోన్ భీమా, ప్రమాద భీమా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అదనపు డిఆర్డీవో జయశ్రీ, వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, నియోజకవర్గ తహసీల్దార్ లు, ఎంపిడివో లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెల పండుగ ఊరేగింపులో యేలిమేటి అమరేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ఆషాఢ మాస బోనాల సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపాలిటీ బాలాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ యూత్, జొన్నాడ పోచమ్మ ఆలయ కమిటీ, జైభీం యూత్ అసోసియేషన్, ఆల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల విగ్రహాల ఊరేగింపులో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జంగయ్య, ఒంగేటి మధుసూదన్ రెడ్డి, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్, సత్యప్రకాష్, మిట్టు, దినేష్, జయవర్ధన్, ఉదయ్ కుమార్, అరుణ్ కుమార్, పవన్ కుమార్, మహేష్, సాయి, వరుణ్, సాయి కుమార్, దినేష్, వంశీ కృష్ణ, జొండా, భాస్కర్, నర్సింహ, సంతోష్, ప్రసాద్, సుధు, పోచం పాల్గొన్నారు.



## సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ మరియు లోన్ యాప్ లను అరికట్టాలని జులై 24 నకిరేకల్ లో ప్రారంభమై ఆగస్టు 02 న మిర్యాలగూడ వరకు జరిగే సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లంమహేష్ పిలుపునిచ్చారు శనివారం నాడు సైకిల్ యాత్ర సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద యువజన సంఘం ఉందన్నారు. అట్లాంటి డివైఎఫ్ఐ నేడు యువతను పట్టిపీడిస్తు బానిసలు చేస్తున్న గంజాయి డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను అరికట్టి యువతను చైతన్యం చేయడానికి సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు . దేశంలో యువత నేడు పలు రకాల వ్యసనాలకు బానిసలు అవుతు సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని అన్నారు. యువతలో మార్పు తీసుకురావడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, మండల ఉపధ్యక్షులు కునూరు గణేష్, నాయకులు బొడ్డుపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు




## మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కూల్ కిట్స్ పంపిణీ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు చేయూతనందించాలనే ముఖ్య ఉద్దేశంతో మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రాంతంలో వనవాసి కళ్యాణ పరిషత్ వారు నడుపుతున్న విద్యార్థి నిలయంలో విద్యార్థులకు మానవతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ రమ్య సౌజన్య విద్యార్థులకు ఉచితంగా రూ.50 వేలు విలువ చేసే స్కూల్ కిట్స్ అందజేశారు. గత సంవత్సర కాలంగా హెల్త్, ఎడ్యుకేషన్ సెక్టార్ లో మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పరిసర ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎడ్యుకేషన్ సెక్టార్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మానవత ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. నల్లమల ప్రాంతంలో ఉన్న అనాథ విద్యార్థులకు నిర్వహిస్తున్న వనవాసి కళ్యాణ పరిషత్ వారికి మానవత ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత ఫౌండేషన్ సభ్యులు, వనవాసి కళ్యాణపరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా బోనాలు వేడుక....

**భద్రాద్రి కొత్తగూడెం జులై 19:** తెలంగాణ రాష్ట్ర విశిష్టత ఉట్టిపడేలా సాంప్రదాయ బోనాల సంబరాలను భద్రాచలం త్రివేణి పాఠశాల లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిరుపమ మాట్లాడుతూ భద్రాచల పట్టణ ప్రజలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు ఆషాడమాస బోనాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బోనాల పండుగ విశిష్టతను తెలియజేయడానికి కొంతమంది విద్యార్థిని విద్యార్థులకు అమ్మవారు మరియు పోతురాజు వేషధారణలో అలంకరించి మరియు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి వివిధ రకాల పండ్లు కూరగాయలతో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించి బోనాల సంబరాలు జరిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పండ్లు కూరగాయల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ కాలం మారుతున్న సందర్భంలో వచ్చే వివిధ రకాల అనారోగ్యాల నుండి వారిని వారు రక్షించుకోవడానికి ఎటువంటి సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలో, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించి విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆ అమ్మవారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల దేవి, అకాడమిక్ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్, సురేష్ ,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆసరా పింఛన్లు పెంచాలి

**వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాల జంగయ్య**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు పెంచి వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు అండగా నిలవాలని వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాల జంగయ్య డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ పర్షపాకుల శేఖర్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన తాలూకా స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాల జంగయ్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి ఆడెపు నాగార్జున మాదిగ, మద్దిలేటి మాదిగ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆసరా పెన్షన్లు రూ. 2వేలు నుండి రూ. 4వేలు, వికలాంగుల కు రూ. 6 వేల వరకు వెంటనే పెంచాలని పర్షపాకుల శేఖర్ డిమాండ్ చేశారు. పెన్షన్ల సాధన కోసం ఆగస్టు 13వ తేదీన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్వహించే వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ల మహా గర్జన సభను విజయవంతం చేయడానికి ఈనెల 21 వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్దారుల జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్, విహెచ్ పి యస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. వికలాంగుల చేయూత పింఛన్దారులందరూ ప్రతి గ్రామం నుండి భారీగా తరలి రావాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమాన్ని జిల్లా కో ఇన్చార్జిలో గూట విజయ్ మాదిగ, కరిగల్ల దశరథం మాదిగ, కల్వకుర్తి ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు అబ్దుల్ సాజిద్, మైనార్టీ నాయకులు ఎం.రవి మాచర్ల పోతుగంటి శ్రీధర్ సింగర్ యాదయ్య, తిరుపతిరెడ్డి, మల్లేష్, దేవదానం, రామస్వామి పోలే లక్ష్మయ్య, గుమ్మకొండ వెంకటయ్య, రాత్లావత్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహనా కార్యక్రమం




**ముఖ్య అతిథిగా జిల్లా డిడబ్ల్యూఓ మల్లేశ్వరి**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి బ్యూరో:** విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా, స్త్రీ, శిశు వయోవృద్ధుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ పథకాల మీద అవగాహనా కొరకు విద్యార్థులకు వన్ డే వర్క్ షాప్ ఫ్లాగ్స్ షిఫ్ స్కీమ్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ యొక్క ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జిల్లా డి డబ్ల్యు ఓ మల్లేశ్వరి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని మరియు వారికి ఉపాధి అవకాశాలతో పాటు జీవనోపాధికి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. సిడిపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై విద్యార్థులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా మేరా యువ భారత్ సూపరింటెండెంట్ దేవి లాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకుంటే నేటి యువతకు ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని తెలిపారు. వరంగల్ జిల్లా నేషనల్ యూత్ అవార్డు మండల పరిషత్ రాములు విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన సదస్సు ద్వారా ముద్ర యోజన పీఎంఈజీపి మరియు ఉపాధి హామీ సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలపై వివరిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిఎం ఇండస్ట్రీస్ ఆఫీసు నుండి వచ్చిన అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటే విద్యార్థిని విద్యార్థులు ఉపాధి బాటలో నడుస్తారని తెలియచేశారు. భూపాలపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ రమణ రావు అధ్యక్షతన ఈ యొక్క ప్రోగ్రాంలో అధ్యాపకులు రామచంద్ర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా ఇందిరమ్మ ఇండ్లు

**మున్సిపల్ కమిషనర్ దశరథ్**

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం మంజూరుచేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రణాళిక బద్ధంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ కమిషనర్ దశరథ్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ప్రయోజనం అందేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ దశరథ్ అధికారులు, సిబ్బందితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం శానిటేషన్ ప్రక్రియ, డంపింగ్ యార్డ్ పరిస్థితులను తనిఖీ చేసి అవసరమైన మార్పులు, చేయాలని సూచించారు. ఈ




కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలో క్విజ్ పోటీలు ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు




**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్:** మహాదేవపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల విద్యా ప్రణాళికను అనుసరించి సహ పాఠ్యాంశాల కార్యక్రమాలలో భాగంగా క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ క్విజ్ పోటీల్లో పాఠశాలలోని మూడు, నాలుగు,ఐదవ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ విజ్ఞానాన్ని పెంచుకోవడం జరిగింది. ఈ క్విజ్ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి మరియు ఉపాధ్యాయులు మనోజ్ కుమార్,విజయలక్ష్మి, సాంబయ్య, నవీన, స్రవంతి, కుమారస్వామి గార్లు పాల్గొని విద్యార్థులను ఉత్సాహంగా పాల్గొనేటట్లు చేయడం జరిగింది.

# బాధిత కుటుంబాలకు అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

**పలు మృతుల కుటుంబాలకు రూ. 15వేలు ఆర్థిక సాయం**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండలంలోని పేద బాధిత కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని రావిచెడు గ్రామపంచాయతీలో మృతి చెందిన సిరి సాలమ్మ, నామంతపూర్ గ్రామపంచాయతీకి చెందిన జాల లక్ష్మయ్య, అన్మాస్ పల్లి గ్రామపంచాయతీ పులేర్ బోర్డ్ తండకు చెందిన జటోత్ దేవుజా కుటుంబాలకు రూ. 5 వేలు చొప్పున రూ. 15వేలు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దశరథ్ నాయక్ శనివారం అందజేశారు. ధైర్యాన్ని కోల్పోకుండా మనో నిబ్బరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ ప్రియా రమేష్ వసంత మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి మాజీ డైరెక్టర్ లయక్ అలీ నాయకులు కృష్ణయ్య రాములు రమేష్ మల్లేష్ రాజు మోబిన్ ప్రశాంత్ రవి వెంకటేష్ రమేష్ జానకిరామ్ జాన్యా శ్రీను రమేష్ హరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- గురుకులాల్లో ఆహార నాణ్యతపై బిఆర్ఎస్ విద్యార్థి విభాగం తనిఖీ
- చౌటుప్పల్ మోడల్ కాలేజీని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం





**చౌటుప్పల్, జులై 19, (క్రైమ్ మిర్రర్):** ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వరుసగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు సంభవిస్తున్న నేపథ్యంలో చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు స్థానిక మోడల్ కాలేజీని సందర్శించారు. వారు విద్యార్థులకు అందుతున్న ఆహార వసతులపై సమగ్రంగా పరిశీలన చేపట్టి, మేనేజ్మెంట్‌కు కచ్చితంగా నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనమే అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ తో విద్యార్థి నాయకులు ముఖాముఖీ సమావేశమై పలు వినతులను స్వీకరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ... కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రత లోపించడంతో చెట్లు, ఎక్కువగా పెరిగాయని, వాటిని తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వంట గది నిర్మించేందుకు కావలసిన సౌకర్యాల కై సహకరించాలని సూచించారు. మోడల్ కాలేజీలో నెలకొన్న సమస్యలపై తాము సంబంధిత అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కళాశాల ప్రిన్సిపల్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల సంక్షేమం పట్ల బిఆర్ఎస్ విద్యార్థి విభాగం చూపుతున్న శ్రద్ధను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల నాయకులు గంగాదేవి శివ, చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు ఊదరి రాకేష్, అత్తు, చింటు, సురేష్, అలీ, రేహన్, నాజర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్ పెట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి పుట్టిన రోజు సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్ సిర్ల హిల్స్ కాలనీ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు హాజరై 150 విద్యార్తులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరుగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బిక్షపతి చారి పుట్టిన రోజు సందర్భంగా గవర్నమెంట్ స్కూల్ లో నోట్ బుక్స్ పంచడం మంచి కార్యక్రమమని వారికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాబోయే రోజుల్లో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని తెలుపుతూ బిక్షపతి చారిని శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమములో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ , గాజుల మధు, మాజీ ప్రజా ప్రతినిధులు బీమ్ రాజ్, జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, నీల రవి నాయక్, ఇంద్రావతి రవి నాయక్, చెవ్వా శ్రావణ్, చిల్లంపల్లి రాజశేఖర్, ద్యాసని తిరుపతి రెడ్డి విక్కీ సాగర్ గోలి శ్రీనివాస్ రెడ్డి సాధు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా మహిళా నాయకులు లతాశ్రీ, మాజీ వార్డ్



నెంబర్ కాసోజు అర్పితా చారి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ హర్పిత రెడ్డి, ప్రదీప్, స్థానిక కాలని అధ్యక్షుడు రుద్ర వెంకటేష్, శివ కుమార్ చారి, అనిల్ అశోక్ బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చోటా స్కూల్‌లో వర్షాకాల ఉత్సవాలు

**చౌటుప్పల్, జూలై 19(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శివాజీనగర్ చోటా స్కూల్‌లో వర్షాకాల వేడుకలు విద్యార్థుల సృజనాత్మకత, ఆనందానికి వేదికగా నిలిచాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వర్షాన్ని నేపథ్యంగా చేసుకొని చిత్రాలు గీయడం, కాగితపు పడవలు తయారు చేయడం, రంగుల గొడుగులు రూపొందించడం వంటి కళాఖండాలను ప్రదర్శించారు. వర్షానికి సంబంధించిన పాటలు పాడుతూ, ప్రత్యేక నృత్యాలతో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు.ఐఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ మాట్లాడుతూ, "వర్షపు నీటిని ఉపయోగించి విద్యార్థులు కొన్ని విజ్ఞాన ప్రయోగాలు నిర్వహించారు. అలాగే, అడ్వెంచర్ నడకల ద్వారా వారు ప్రకృతిని ఆస్వాదించారు. ఇలాంటి



కార్యక్రమాలు పిల్లల సృజనాత్మకతను, ఊహాశక్తిని పెంపొందించడమే కాకుండా, వారికి ప్రకృతితో అనుబంధాన్ని పెంచేలా సహాయపడతాయి" అన్నారు. విద్యార్థులు వర్షపు గియర్ ధరించి వర్షంలో ఆడటం, వర్ష నృత్యాలు చేయడం, వర్షానికి సంబంధించిన పద్యాలను చెప్పడం వంటివి చేసారు. ఈ వేడుకలు చిన్నారులకు వర్షాకాలం యొక్క అందాన్ని, ప్రాముఖ్యతను అర్థం చేసుకునేలా చేశాయి. అలాగే, స్నేహితులతో కలిసి సరదాగా గడిపే అవకాశం కలిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషంగా పాల్గొన్నారు. చివరిలో చిన్నారుల నవ్వులు, ఆనంద నృత్యాలు ఈ వేడుకకు మరింత మెరుగును చేకూర్చాయి.



# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన చిగురు సాయి ప్రసాద్ యాదవ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ కు చెందిన చిగురు సాయిప్రసాద్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ నాయకత్వం పట్ల ఆకర్షితులై గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన విధానాలు నచ్చి పార్టీలో చేరినట్లు ప్రసాద్ యాదవ్ తెలిపారు. గౌతమ్ నగర్ డివిజన్ తో పాటు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి స్థానిక నాయకత్వానికి మద్దతుగా ,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్లాలని కేటీఆర్ సూచించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,సురేష్, సాయి కృష్ణ, జై కృష్ణ,నిఖిల్, కార్తీక్, భాను,జాన్,సంజు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం కు వినతి పత్రం అందజేసిన తాజ్పూర్ గ్రామస్తులు

- శ్రీశ్రీశ్రీ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ని రద్దు చేయాలి

**భువనగిరి,జూలై 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామస్తులు శ్రీ శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ని గ్రామంలో ఎవరి ప్రమేయం లేకుండా దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీని వేశారని అట్టి కమిటీని రద్దుచేయాలనితాజ్పూర్ గ్రామస్తులు,బి ఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎవరికి తెలవకుండా ఎవరి ప్రమేయం లేకుండా శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయం కమిటీని వెయ్యడం చాలా దారుణమని అన్నారు. అట్టి కమిటీని తక్షణమే రద్దుచేసి గ్రామంలోని అందరి అభిప్రాయం తీసుకొని నూతన కమిటీని వేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, గిరిబాబు మైసయ్య వెంకటేష్ గోవర్ధన్ కిరణ్ సందీప్, రామకృష్ణ, మధు,కృష్ణ రాములు నరసింహ రాజు కొండల్ భాస్కర్ మహేష్ నరసింహ రమేష్ బాలయ్య పోచయ్య శంకరయ్య యువకులు తదితరులు పాల్గొన్నారు.





# ఇసుక అక్రమ నిలువలు సీజ్

**మద్దిరాల క్రైమ్ మిర్రర్:** మద్దిరాల మండలంలోని మామిళ్ళ మడవ గ్రామ హ్యాబిటేషన్ పీర్య తండా నందు గల భూక్యా వీరన్న తండ్రి హరి సింగ్ పొలం వద్ద 12 ట్రిప్పుల ఇసుక డంపు, అజ్మీర తేజ తండ్రి చంద్రు పొలం దగ్గర 08 త్రిప్పుల ఇసుక డంపు మరియు అజ్మీర భద్రు తండ్రి చిన్న పీర్య ఇంటి ఆవరణలో గల సుమారు 20 ట్రిప్పుల ఇసుక డంపు లను ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసినందున మద్దిరాల పోలీసు వారు మరియు రెవెన్యూ మండల అదనపు గిరిదవర్ వహీద్ లు కలిసి అట్టి ఇసుక డంప్ లను సీజ్ చేసి మామిండ్లమాడవ పంచాయతీ సెక్రెటరీ కి స్వాదీన పరచనైనది మరియు తదుపరి చర్యలు రెవెన్యూ అధికారులు తీసుకోవడం జరుగుతుంది ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసిన అక్రమంగా నిల్వచేసిన చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది అని మద్దిరాల ఎస్సై వీరన్న తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలి



**చండూరు, క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణం మహిళా అధ్యక్షురాలు కారింగు పల్లవి ఆధ్వర్యంలో శనివారం పార్టీ పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటు పాటుపడాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. మహిళా హక్కుల కోసం పనిచేస్తూ రాబోవు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. పట్టణంలోని వార్డు అధ్యక్షులను త్వరలో నియామకం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బోడ సునీత, సంగేపు విజయ, కళ్లెం కవిత, సోనీ తస్లిం, ఉప్పర బోయిన పద్మ, భూతరాజు పార్వతి, గంజి వరలక్ష్మి, గుంటి శోభ, షమీం హసీనా, గానుగు రమాదేవి, కారింగు కలమ్మ , దోమల పెల్లి మమత, బుపాక మంగ, ఆఫ్రిన్, కారింగు నిసత మహిళ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# డిసిసిబి చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన జూలూరు శ్రీనివాస్

**చండూరు, క్రైమ్ మిర్రర్:** డిసిసిబి బ్యాంక్ హెడ్ ఆఫీస్ నల్గొండ లో శనివారం పాలకవర్గం మీటింగ్ జరిగింది. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి జాతీయ స్థాయిలో నాఫ్కాబ్ డైరెక్టర్ గా ఎన్నికైనందుకు వారికి చండూరుకు చెందిన డిసిసిబి డైరెక్టర్, చేనేత సహకార సంఘం చైర్మన్ జూలూరు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గొంగిడి మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, గుడిపాటి సైదులు, కొండ సైదులు,అందం లింగం యాదవ్,కోడి సుష్మ ఏ సి రెడ్డి దయాకర్ రెడ్డి, వీరస్వామి, జయరాం నాయక్,రంగాచారి, సిఈఓ శంకర్రావు పాల్గొన్నారు.





# మల్లారెడ్డి కుంట ఎత్తు పెంచడంతో 12 ఎకరాల పత్తి పంట నష్టం

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అరేగూడెం గ్రామానికి చెందిన వంగూరి శ్రీనివాస్ యాదవ్, వారి కుటుంబ సభ్యులకు చెందిన 12 ఎకరాల పత్తి పంట నీటమునిగింది.ఇటీవల మల్లారెడ్డి కుంట ఎత్తు పెంచడంతో నిన్న మొన్నటి వర్షలకు నీరు భారీగా చేరి నిండడంతో తమ 12 ఎకరాల పత్తి పంట పూర్తిగా నీట మునిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలనీ వేడుకుంటున్నాడు.

# రాజకీయాలలో గెలుపోటములు సహజం

- అనుచరులు వెంట రాలేదని, ఓడిపోయామని భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటు
- మల్కాజ్గిరి లో మైనంపల్లి రౌడీ రాజకీయం
- ఇకపై బీసీల జోలికి వస్తే సహించేది లేదు
- కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన బి ఆర్ ఎస్ నాయకులను పరామర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** అల్వాల్ లో బోనాలు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులకు జరిపిన దాడిలో గాయపడిన గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ భర్త రాము యాదవ్, మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ , బీఆర్ఎస్ నాయకుడు చిన్నా యాదవ్ జె ఏ సి వెంకన్న నుశనివారం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్ , పద్మారావు గౌడ్ , గంగుల కమలాకర్ , మధుసూదనాచారి , కాలేరు వెంకటేష్ , ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మర్రి రాజశేఖర్ రెడ్డివారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపోటములు సహజమని ఓడిపోయామని వ్యక్తిగత రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు. బోనాల పండుగకు చెక్కుల పంపిణీ కార్యక్రమం దేశంలో ఎక్కడాలేదని, బోనాల పండుగలు జరుపుకునేవారు చందాలు వసూలు చేయవద్దని తమ ప్రభుత్వంలో బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ప్రవేశపెట్టారని తలసాని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులకు ఎవ్వరికైనా ప్రోటోకాల్ అనేది ఒక గౌరవమని అది అడిగినందుకు భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు.ప్రోటోకాల్ పాటిచాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెప్పారని అయినా మేము ఓడిపోయామని వీళ్లమీద దాడులు చేసి చంపేసే ప్రయత్నం చేస్తామంటే ఊరుకునే సమస్య లేదన్నారు. గొడవల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయి అంటే తాము గోడల సిద్ధమే అని తెలిపారు.హైద్రాబాద్ లో ఇలాంటి సంఘటనలు జరగటం కారణంగా దేశం లోని తెలంగాణ కు చెడ్డపేరు వస్తుందని తద్వారా నగరానికి పెట్టుబడులు రావని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో నివసించే పేద మధ్యతరగతి ప్రజలపై మైనంపల్లి హనుమంతరావు తన కుమారుడు ఇద్దరు కలిసి రౌడీయిజం చలాయిస్తున్నారని ఇదే కాంగ్రెస్ పాలనలో ప్రజలకు జరిగే



న్యాయమా అని ప్రశ్నించారు. మైనంపల్లి అనుచరులు రౌడీయిజం చేస్తున్న పోలీసులు తిరిగి దెబ్బలు తిన్న బిఆర్ఎస్ కార్యకర్తల పైనే కేసులు నమోదు చేయడం విడ్డూరమని తెలిపారు. ఇలాగే దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం ప్రజాస్వామ్య లో దాడులకు తావు లేదని అన్నారు.దాడులకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. రాబోయేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని గుర్తు పెట్టుకోవాలన్నారు ఎమ్మెల్సీ శ్రవణ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో రౌడీయిజం కు అడ్డు అదుపు లేకుండా పోతుందని మరో నయీం లాగ మైనంపల్లి వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ కార్యకర్తల పై దాడులను పోలీసులు పట్టించుకోవడం లేదని అన్నారు.డీజీపీ అసలు ఏం చేస్తున్నారు.. రౌడీల పాలన..? ప్రజా పాలన..? అని ప్రశ్నించారు.పోలీసులు దాడులు జరుగుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఇదెక్కడి. కాంగ్రెస్ పాలనలో బ్రాండ్ హైద్రాబాద్ సర్వనాశనం అయిందని విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ నాయకులను కేసీఆర్, కేటీఆర్ ను ఇష్టం వచ్చినట్లు తిడుతున్నా పట్టించుకోకపోవడం దేనికి సంకేతం అన్నారు. మైనంపల్లి మల్కాజిగిరి లో గుండా రాజకీయం చేస్తున్నారని ఇకపై రాష్ట్రంలో ఎక్కడ బీసీల పై దాడులు చేసిన సహించేది లేదన్నారు. బీసీలు తిరగబడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికలాంగులు సదరం సర్టిఫికెట్ కు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వికలాంగులు సదరం సర్టిఫికెట్ కు ఆధార్ కార్డు వైద్య శిబిరంలో వికలాంగుల ధ్రువీకరణ పత్రం( సదరం) పొందిన దివ్యాంగులందరూ కేంద్ర ప్రభుత్వం నుండి జారీ చేసిన యుడిఐడి కార్డు,సదరం సర్టిఫికెట్ తో ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని దివ్యంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఇమ్మడి నటరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జారీ చేసిన వైకల్య ధ్రువీకరణ పత్రాలలో సరైన ఫోన్ నెంబర్,ఆధార్ నెంబర్ అనుసంధానం లేకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ప్రస్తుతం ఆయా మండలాల్లో తప్పనిసరిగా పూర్తి వివరాలతో అనుసంధానం చేసుకోవాలని అన్నారు.

# పుట్టపాక హైస్కూల్ లో రోబోటిక్స్, ఏఐపై అవగాహన సదస్సు

- ఐటింకర్ -ట్రైన్ బెంచ్ ఆధ్వర్యంలో నిర్వహణ.
- భవిష్యత్ అంతా రోబోటిక్స్ అండ్ ఏఐ దే.
- పాఠశాలల్లో రోబోటిక్ లాబ్స్ ఏర్పాటు.
- సంస్థ సీఈఓ సుమన్ కుమార్ రెడ్డి.

**సంస్థాన్ నారాయణపురం, జూలై 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక జడ్పి హైస్కూల్ లో ప్రముఖ రోబోటిక్ సంస్థ ఐటింకర్ ట్రైన్ బెంచ్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)పై ఉచిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికంగా వస్తున్న మార్పులను వివరిస్తూ సాగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఎంతో ఉత్సహాన్ని నింపింది. భవిష్యత్ లో విద్యార్థుల చదువుల్లో రోబోటిక్స్ అండ్ ఏఐ కోర్సులకు ఉన్న ప్రాధాన్యతను కూడా ఇందులో ప్రముఖంగా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రోబోలు, సెన్సర్లు, ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని కల్పించారు. విద్యార్థులు తాము స్వయంగా చిన్న రోబోలు నిర్మించడం, ముఖం, శబ్దాన్ని గుర్తించే విధానాలను అర్థం చేసుకోవడం, సాంకేతికత వాస్తవ జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో చూడగలిగారు. చాలా మంది విద్యార్థులు ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానాన్ని తొలిసారి దగ్గర నుంచి చూడడం వల్ల చాలా ఆనందం వ్యక్తం చేసారు. జిజ్ఞాసతో కూడిన ప్రశ్నలు అడుగుతూ ఉత్సాహంగా చర్చల్లో పాల్గొన్నారు, భవిష్యత్ లో తాము కూడా ఇలా రోబోల అభివృద్ధి లో పాలు పంచుకుంటామన్న ఆత్మవిశ్వాసాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ కొట్టం సుమన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడంతో పాటు, సాంకేతిక రంగంలో ఎవరికైనా ఎదగాలన్న నమ్మకాన్ని కలిగించడం కోసమే దీన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. తమ ఐటింకర్ ట్రైన్ బెంచ్ ద్వారా ఇటువంటి శిబిరాలను మరిన్ని పాఠశాలల్లో నిర్వహించాలని ప్లాన్



చేసినట్లు వెల్లడించారు. వీటి వల్ల విద్యార్థుల్లో అవసరమైన ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. హన్మంతు మాట్లాడుతూ రోబోటిక్స్ యుగం నేపథ్యంలో ఈ కార్యక్రమం తమ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు దోహద పడిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కొత్తపల్లి శ్రీనాథ్, కే. అశ్విత్ రాజ్, పాఠశాల ఉపాధ్యాయుడు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నరేందర్ రెడ్డితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక, వివాహేతర సంబంధంతోనే హత్య

ఒక మూఠాగా ఏర్పడి హత్య చేశారని సౌత్ఈస్ట్ జోన్ డీపీపీ చైతన్యకుమార్ వెల్లడించారు. శనివారం సాయంత్రం సైదాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సౌత్ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ శ్రీకాంత్, టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందే శ్రీనివాస్, మలక్‌పేట, సైదాబాద్ డివిజన్ల ఏసీపీలు సుబ్బరామిరెడ్డి, సోమ వెంకట్ రెడ్డిలతో కలిసి వెల్లడించారు. చైతన్యపురిలో నివసించే కేతావత్ చందు నాయక్ (48) సీపీఐ స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా పనిచేస్తున్నారు. ఈ నెల 15న మలక్‌పేట్ మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని శాలివాహన నగర్ పార్క్ వద్ద వాకింగ్ చేసి బయటకు వస్తున్న అతడిపై దొంతి రాజేశ్, అలియాస్ రాజన్న తన అనుచరులతో కలిసి రివాల్వర్‌తో కాల్పులు జరిపి హత్య చేశారు. తొమ్మిది మంది ఒక ముఠాగా ఏర్పడి చందు నాయక్ కంట్లో కారం పోసి హత్య చేశారు. ప్రధాన నిందితుడు రాజన్నతో పాటు ఏడుకొండలు, అర్జున్ జ్ఞానప్రకాశ్, లింగిబేడి రాంబాబు, ప్రశాంత్, శ్రీను అలియాస్ నాగరాజును అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి పిస్టల్, రివాల్వర్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ నరేశ్, డీఐ జయశంకర్, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.



# బాలసభల ద్వారా విద్యార్థుల సృజనాత్మకత వెలికితీత

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** అక్షర ఫౌండేషన్ సహకారం శనివారం నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే బాలసభను నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికార బి. రాములు నాయక్ మాట్లాడుతూ బాలసభలు విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించడానికి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడానికి ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. బాలసభలో క్విజ్, ప్రసంగాలు విద్యార్థులకు భవిష్యత్ లో చాలా ఉపయోగ పడతాయని తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రాములు ,అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రామ్ కుమార్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పంజాల రాములు, వంగపల్లి రమేష్, వసంత రాణి, ముంతాజ్ బేగం గుగులోతు మోతిలాల్, పులుసు శ్రీనివాస్, ఇరుగు సోమయ్య, ముప్పాని కృష్ణారెడ్డి, నాగిరెడ్డి ఉమేష్ రెడ్డి, ఝాన్సీ, మాధవి,స్వాతి, శ్రావణ్ కుమార్, నాగేందర్, ఎల్లమ్మ, అమూల్య, మౌలానా, ఆశ, ఉమ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో కార్మికుడి మృతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజిత్ బన్సాల్ తన భార్య పిల్లలతో కలిసి చిట్యాల మండల పరిదిలోని ఎపురు గ్రామములో గల డి ఈ సి కంపెనీలో కూలిపనిల నిమిత్తం వచ్చి గత రెండు సంవత్సరముల నుండి కంపని రూమ్ లోనే ఉంటూ పనులకు వెళ్తున్నారు. 18/07/2025 రోజు వర్షం వస్తున్న సమయంలో తను నివాసం ఉంటున్న షెడ్ పక్కన ఉన్న ఇనుప రాడ్ ను పట్టుకోగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లుగా మృతుని భార్య రాధ భన్సాల్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు

# 29న జరిగే సిపిఎం పార్టీ జిల్లా వర్క్ షాప్‌ను జయప్రదం చేయండి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు: బూరుగు కృష్ణారెడ్డి

**చౌటుప్పల్, జులై 19, (క్రైమ్ మిర్రర్):** అర్హులైన వారందరికీ వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు పెన్షన్ లను ఇవ్వాలని సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శనివారం సిపిఎం మున్సిపాలిటీ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... గత నాలుగు సంవత్సరాలుగా వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, బోదకా లు, టిబి వ్యాధిగ్రస్తులు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు పెన్షన్లకు అప్లై చేయడం జరిగిందని తెలిపారు. అధికారుల చుట్టూ అనేకమార్లు తిరిగిన పెన్షన్లు మంజూరు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలోని పేదలను అధికార పార్టీ ఇబ్బందికి గురి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్న అతి గతి లేదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, మాట్లాడుతూ... ఈనెల 29న లింగారెడ్డిగూడెం లో ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా వర్క్ షాప్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. అఖిల భారత మహాసభలలో కర్తవ్యాలను జిల్లాకు అన్వయించి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తామని, ప్రజా ఉద్యమాలపై, సమస్యలపై, జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. అనంతరం జిల్లా వర్క్ షాప్ కరపత్రం విడుదల చేశారు. ఈ సమావేశంలో



మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వారు రామేశ్వరి, నాయకులు బండారు నరసింహా, చీర్క సంజీవరెడ్డి, బత్తుల దాసు, చీరక అలివేలు, ఆకుల ధర్మయ్య, బోయ యాదయ్య, పొట్ట శ్రీను, చికూరి ఈదయ, తొర్పునూరి మల్లేశం, జంగయ్య, కొండే శ్రీశైలం, సిహెచ్ పాండు, సప్పిడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చేనేత సమస్యలపై కమిషనర్ శ్రీమతి శైలజ రామయ్యర్ గారిని కలిసిన చండూరు పద్మశాలి సంఘం నాయకులు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** పలు చేనేత సమస్యల పైన శనివారం చండూరు పద్మశాలి సంఘం, చేనేత కార్మిక సంఘం, చేనేత పరిరక్షణ సంఘం నాయకులు హైదరాబాదులోని హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ కమిషనర్ శ్రీమతి శైలజ రామయ్యర్ గారిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సమస్యలను వివరించారు. ముఖ్యంగా నేతన్నకు భరోసా పథకానికి సంబంధించి నిబంధనలు కార్మికులకు ఇబ్బందిగా ఉన్నాయని తెలిపారు. సరైన అవగాహన కార్మికులకు లేదని వివరించారు. త్రిఫ్ట్ ఫండ్ కడుతున్న వారందరికీ నేతన్న భరోసా కల్పించాలని కోరారు. ఇంకా మిగిలిపోయిన అర్హులైన వారందరికీ జియో ట్యాగ్ నెంబర్లు, త్రిఫ్ట్ పథకాన్ని వర్తింపచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన విధి విధానాలు కార్మికులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. చేనేత ఉత్పత్తులకు సంబంధించి లేబులు ఉంటుందని దాన్ని స్కాన్ చేస్తే ఎవరు తయారు చేసింది ఎక్కడ తయారైంది అన్ని విషయాలు ఉంటాయని ఫలితంగా ఉత్పత్తులకు చెక్కు పెట్టొచ్చని తెలిపారు. నేతన్నకు భరోసా పథకం అవగాహనకు సంబంధించి త్వరలోనే కరపత్రాలు పంపిణీ చేస్తామని అలాగే సొసైటీల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. త్వరలోనే రుణమాఫీ నిధులు కూడా కార్మికుల ఖాతాలో జమవుతాయి అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం తాము నిరంతరం కృషి చేస్తున్నట్టుగా వివరించారు. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, ఉపాధ్యక్షుడు పున్న ధర్మేందర్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకటేశం, చేనేత పరిరక్షణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన జేఏసీ వెంకన్నను పరామర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** అల్వాల్ లో బోనాలు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు జరిపిన దాడిలో గాయపడిన జె ఏ సి వెంకన్న ను శనివారం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్ , పద్మారావు గౌడ్ , గంగుల కమలాకర్ , మధుసూదనాచారి , కాలేరు వెంకటేష్ , ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మర్రి రాజశేఖర్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా దాడి జరిగిన తీరును జె ఏ సి వెంకన్న వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి మల్కాజ్గిరి లో వ్యక్తిగత రాజకీయాలు చేస్తున్నారని, మైనంపల్లి తీరు వల్ల మల్కాజ్గిరి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కేవలం ఎన్నికల సమయంలో రాజకీయాలు తప్ప తన వెంట రాలేదని నాయకుల పై కక్ష కట్టి భౌతిక దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి శాంతి భద్రతలకు బంగం కలగ కుండా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ విషయంపై చట్టసభలో మాట్లాడుతామన్నారు.

# విద్యా ఉద్యోగ చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

✦ బీసీలపై దాడులు అరికట్టడానికి రక్షణ చట్టం తీసుకురావాలి ✦ తీన్మార్ మల్లన్న పై దాడిని ముక్తకంఠంతో ఖండించిన బిసి కుల సంఘాల ప్రతినిధులు

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలో గౌనికాడి రాములు యాదవ్ అధ్యక్షతన క్యూఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన దేవరకద్ర నియోజకవర్గస్థాయి బీసీ కుల సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా విజయ్ కుమార్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రిటైర్డ్ విద్యాశాఖ అధికారి మరియు వేణుగోపాల్ మాజీ జడ్పిటిసి చిన్నచింత కుంట, రాజేష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి భూత్పూర్ మండలం విశిష్ట అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తరువాతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని,అమలు కాని హామీలు, ఆర్డినెన్స్ల పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తే తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమం చేపడతామని,తమిళనాడు తరహాలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావాలంటే ఈ అంశాన్ని రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేలా పార్లమెంటు ద్వారా చట్టం రూపొందించేందుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని,స్థానిక సంస్థలలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ సవరణ చేయకుండా శాసనసభలో మరియు పార్లమెంటులో ఎలాంటి చర్చ చేయకుండా బిల్లు పెట్టకుండా కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరగదని 42 శాతం రిజర్వేషన్ విద్యా ఉద్యోగ రంగాలతో పాటుగా చట్టసభలలో రిజర్వేషన్ పార్లమెంట్ ద్వారా చట్టం చేసినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ



ప్రతినిధులు ముక్తకంఠంతో ప్రతిఘటించారు బీసీలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై రాష్ట్రంలో జరిగినటువంటి దాడిని తీవ్రస్థాయిలో బిసి సమాజం వ్యతిరేకిస్తుందని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా బీసీలకు రక్షణ చట్టం తేవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకటన్న గౌడ్ యాదగిరి మాజీ వార్డు సభ్యులు తిరుపతయ్య వాల్మీకి మూసాపేట మండల బీజేపీ అధ్యక్షులు సిటీకేబుల్ బాలు బిజెపి ప్రధాన కార్యదర్శి కొత్తకోట సురేష్ గౌడ్ కార్యదర్శి కొత్త గంగాధర్ దేవరకద్ర గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్ లాల్కోట రవి రాజేందర్ ఘటన మూర్తి కిషన్ నాయక్ టీడీపీ రమేష్ చారీ రామచంద్రయ్య డోళ్లు మన్యం సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్ తిరుపతయ్య యాదవ్ మహేశ్వరి రాములు యాదవ్ కొత్తకోట మాజీ కౌన్సిలర్ శేఖర్ నాయడు వెంకటేష్ రామకృష్ణ వడ్డెర సంఘం జిల్లా నాయకులు అజ్జకొల్లు బుచ్చన్న మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ ఉషన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల పండగ ఉత్సవాలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మండల కేంద్రంలోని నారాయణ పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు. అనంతరం నారాయణ పాఠశాలలో తెలంగాణ సాంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ యొక్క విశిష్టతను, మన సాంప్రదాయాలను, విద్యార్థులకు వల్లి కుమార్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం గోపాల్, డీజీఎం వల్లి కుమార్, ప్రిన్సిపాల్ దివ్య, కన్సిడర్ కనకరాజు, అనూష, భయలక్ష్మి, వనిత, విపిఎస్, రాజేందర్ రెడ్డి శ్రీకాంత్, కార్తీక్, సనోవర్ విద్యార్థులు పాల్గొన్నారు.






## జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ సమావేశంలో అంబోజి శ్రీనివాస్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దిశా కమిటీ చైర్మన్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించినటువంటి సమావేశంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి జిల్లాలోని పలు ప్రభుత్వ అధికారులను ప్రశ్నించడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ కార్పొరేషన్ లో పెండింగ్ లో ఉన్నటువంటి రేడియల్ నెంబర్ 26 రోడ్డు, కేంద్ర ప్రభుత్వ ఎన్ఎల్ఎం స్కీం, ప్రభుత్వం పాఠశాలలో టీచర్ల కొరత, లెనిన్ నగర్ లోని మాయమైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అన్యాక్రాంతమవుతున్న పార్కు స్థలాల మరియు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వివరాలు అధికారులకు తెలియజేయడం జరిగింది.




## ఐఐటి విద్యార్థికి మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఆర్థిక సాయం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** న్యూ మాస్టర్ మైండ్స్ కళాశాల అకాడమిక్ అచివ్ మెంట్ అవార్డ్స్ 2025 ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేశారు. ఐఐటీ లో ప్రవేశం పొందిన నవీన్ కుమార్ తండ్రి గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడన్న విషయం తెలుసుకొని అతనికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ న్యూ మాస్టర్ మైండ్స్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతు విద్యార్థులకు మాములు కోర్సులతో పాటు వివిధ రంగాలలో సైతం నైపుణ్యం పెంచుకోవాలన్ని సూచిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్న స్కిల్ యూనివర్సిటీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్ఫూర్తి కాలేజీల సీఈవో హెూలీదర్ రెడ్డి విద్యార్థులకు చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం చేసినందుకు వారికి ప్రత్యేకంగా అభినందించారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి వారి బంగారు భవిష్యత్తుకు సహకారం అందిస్తున్న వారి సేవ దృక్పథం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులందరూ రంగురంగుల దుస్తులు ధరించి బోనం ఎత్తుకొని అమ్మవారికి ఊరేగింపుగా వెళ్లి బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే పండగ ఈ బోనాల పండుగని, అందరి పైన అమ్మవారు తమ కరుణాకటాక్షాలు కురిపించాలన్నారు. పాఠశాల వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత శక్తివంతమైన అమ్మవారిని బోనాల సందర్భంగా పూజించుకొని తరించడం చాలా అదృష్టమని అన్నారు. విద్యార్థులు అందరూ బోనం ఎత్తుకొని పోతురాజుల సమక్షంలో బడంగ్పేట్ లోని అమ్మవారికి బోనాలను సమర్పించి తమ కోరికలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ భానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.




# లార్డ్స్ హై స్కూల్లో వైభవంగా ఆషాఢమాస బోనాల వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ జిల్లెల్లగూడలోని లార్డ్స్ హై స్కూల్ లో బోనాల ఉత్సవాల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలంకరణతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాల పండగ విశిష్టతను తెలుపుతు ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఎంతో ఉత్సాహంగా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ బోనాలు అమ్మవారిని పూజించే హిందువుల పండుగ ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్, తెలంగాణ మరియు రాయలసీమ కొన్ని ప్రాంతాల్లో జరుపుకుంటారని, పండుగ మొదటి, చివరి రోజుల్లో ఎల్లమ్మ పూజలు చేస్తారని తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన సంస్థ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1813లో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో ప్లేగ్ వ్యాధి ప్రబలడం వలన హైదరాబాద్ నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉజ్జయినీ లో మహంకాళి ఆలయంలో అప్పటి సైనికులు ఒక బెటాలియన్ వెళ్లి పూజలు చేసి మొక్కుబడి చెల్లించి తిరిగి సికింద్రాబాద్ లో మహంకాళి ఆలయంలో విగ్రహాన్ని ప్రతిష్టించారు, దీని వల్ల ప్లేగ్ వ్యాధి నివారణ జరిగిందని ప్రజల విశ్వాసమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా సంస్థ డైరెక్టర్ సిద్దాల శ్రీలత మాట్లాడుతూ బోనాలు తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ అని బోనాల పండగలో ప్రజలు తమ ఇళ్లలో కొత్త కుండలో పాలు పెరుగు బెల్లం అన్నం కలిపి వండి దానిని నైవేద్యం గా అమ్మవారికి సమర్పిస్తారని, ఈ పండుగను అమ్మవారికి కృతజ్ఞతగా తమ కోరికలను నెరవేర్చమని వేడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజుల నృత్యలతో విద్యార్థుల బోనాల ప్రదర్శన ఎంతో అంగరంగా వైభవంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.




## కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు నిరుపేదలకు అండగా ఉంటుంది

**కూకట్ పల్లి, జులై 19 (క్రైమ్ మిర్రర్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తూ చేసుకోగ 1,09,000/- రూపాయలు మంజూరు అయినవి. కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ కి చెందిన 1) రాచూరి సంధ్యారాణి (భర్త) రాచూరి విజయకుమార్ 59,000 రూపాయల చెక్కు, 2) అల్లాపూర్ కి చెందిన చంద్రమౌళి (తండ్రి) లేట్ కే సంగప్ప 50,000 రూపాయల చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని హేమదుర్గ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు బండి రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, తూము వేణు, మస్తాన్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.





## మూసాపేట్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా ఇస్లావత్ నాయక్ బాధ్యతలు

### శుభాకాంక్షలు తెలిపిన బాలాజీ నగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు

**కూకట్ పల్లి, జులై 19 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ జిహెచ్ఎంసి కార్యాలయంలో మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా ఇస్లావత్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం బాలాజీ నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు మూసాపేట డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలాజీనగర్ డివిజన్ అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ఆమె డీసీతో చర్చించారు. పురపాలక సమస్యలు, డ్రెయినేజ్, రోడ్డు మరమ్మతులు, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన శిరీష బాబురావు, వీటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన డీసీ ఇస్లావత్ నాయక్ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సీజనల్ వ్యాధుల పై హాస్టల్ విద్యార్థులకు అవగాహన

**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** మండల కేంద్రంలోని బీసీ బాలికల,బాలుర వసతిగృహం, ఎస్సీ బాలుర వసతి గృహం ల యందు మండల ఆరోగ్యశాఖ అధికారులు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత పై శనివారం విద్యార్థులకు సిహెచ్ఓ చరణ్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు సంభవిస్తాయని,అవి ఒకరి నుండి మరొకరికి కుట్టడం ద్వారా వ్యాపింపజేస్తాయని, వర్షాకాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన విరోచనాలు, బంక విరోచనాలు, కలరా వంటి రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన, పరిశుభ్రమైన నీటిని త్రాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు జ్యోతి, రాజు, అంజయ్య, హెచ్ఏ నగేష్,ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లవేళలా ముందుంటా


**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

**కూకట్ పల్లి, జూలై 19 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పై హార్టికల్చర్, ఎలక్ట్రికల్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమత నగర్ కాలనీ లో నుండి ప్రగతి నగర్ వెళ్లే వాహనాలతో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది కలగకుండా చూడాలని కాలనీ వారి విజ్ఞప్తి మేరకు, అక్కడ రోడ్ అంచులలో ఉన్న చెట్లను, అలానే జియో ఫైబర్ వారి స్తంభాలను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ దాసు, ఎలక్ట్రికల్ లైన్ మెన్ శ్రీనివాస, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**బాలానగర్ సీఐ నర్సింహా రాజు**

**బాలానగర్, జూలై 19 (క్రైమ్ మిర్రర్) :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రత్యేక పాత్ర పోషిస్తాయని, నేరస్తులను గుర్తించటంలో సిసిటీవీలు కీలకమని వాటిని అందరూ తమ సముదాయాలలో ఏర్పాటు చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. శనివారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిరినగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన 27 సీసీ కెమెరాలతోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ని స్కూల్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు పాల్పడేవాళ్లు కూడా భయపడుతారన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ శ్రీకాంత్, టీచర్లు, పోలీస్ సిబ్బంది ఇష్ఫాకార్, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు ఆరు లైన్ల రోడ్డు విస్తరణ పనులను త్వరలో ప్రారంభిస్తాం...

**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**కుత్బుల్లాపూర్, జూలై 19 (క్రైమ్ మిర్రర్) :** నగరంలోని మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం వలన ఆరు లైన్ల రోడ్డు విస్తరణ పనులను త్వరలో ప్రారంభించబోతున్నామని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు 6 లైన్ల రోడ్డు విస్తరణ, బాచుపల్లి ఫ్లై ఓవర్ మల్లంపేట్ ఎగ్జిట్ ఓ ఆర్ ఆర్ నుండి బాచుపల్లి వరకు రోడ్డు విస్తరణ, కొంపల్లి నుండి బహదురుపల్లి, గండిమైసమ్మ నుండి బాచుపల్లి వెళ్లే రహదారిలో 1.5 కి మీ రోడ్డు ఫారెస్ట్ ని అనుకోని ఉండడం వలన ఫారెస్ట్ సంబంధించిన అనుమతుల గురించి మినిస్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో సమావేశంలో మినిస్టర్ సదురు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ప్రణాళిక రూపొందించి జులై నెల ఆఖరి లోపు పనులు పూర్తిచేసుకోని సెప్టెంబర్ లో ప్రారంభించాలని సూచించారు. అదే విధంగా జీడిమెట్ల నుండి షాపూర్ వెళ్లే పైప్ లైన్ రహదారి లో షీల్డ్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ కమిషనర్లతో, రెవిన్యూ డివిజినల్ %ఽ% జోనల్ కమీషనర్ ఆఫీసర్లతో, తహసీల్దార్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## సూరారం లోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో భక్తిశ్రద్ధలతో వైభవంగా బోనాల ఉత్సవం




**కుత్బుల్లాపూర్, జులై 19 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం విలేజ్ నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, విద్యార్థులు పోతురాజు వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే పల్లకీ ఊరేగింపు, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణ సంప్రదాయ అలంకరణలతో కళకళలాడింది. పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ సాంప్రదాయాలు, సంస్కృతి, మానవ విలువలు విద్యార్థుల్లో పెంపొందించడమే మా లక్ష్యంఅని, పిల్లలు పాఠశాలలో విద్యా బోధనతో పాటు మన సంస్కృతిని అభివృద్ధి చేసుకోవాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు.



## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ షో ప్రారంభం

**బంగారం పైన ఫ్లాట్ 30% డిస్కౌంట్**

**ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**సంస్థ సేల్స్ మేనేజర్ షేక్ నజీర్**

**కూకట్ పల్లి, జూలై 19 (క్రైమ్ మిర్రర్) :** కెపిహెచ్బి కాలనీలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ షో ఘనంగా ప్రారంభమైంది. ఈనెల 19వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ సేల్స్ మేనేజర్ షేక్ నజీర్ తెలియజేశారు. ఈ సేల్స్ ద్వారా వివిధ రకాల ఆభరణాలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. అదేవిధంగా ఆషాఢ మాసం సేల్స్ కూడా నడుస్తున్నాయని బంగారం పైన ఫ్లాట్ 30% డిస్కౌంట్ ను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా పలువురు యువతులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కు సంబంధించిన బంగారు ఆభరణాలను ధరించి సందడి చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

